మెదక్ సంగారెడ్డి సిద్దిపేట 1
నవతెలంగాణ
శుక్రవారం 11 ఆగస్టు 2023

చేగుంటలో సెల్ టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్..

వీఆర్ఏ వ్యవస్థపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్..

నవతెలంగాణ-చేగుంట

వీఆర్ఏ వ్యవస్థ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్డు మహంకాళి దేవాలయం పక్కన ఉన్న సెల్ టవర్ ఎక్కి ఓ వ్యక్తి హల్చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్ అనే యువకుడు వీఆర్ఏ వ్యవస్థ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసన వ్యక్తం చేస్తూ సెల్ టవర్ ఎక్కి కూర్చున్నాడు. గమనించిన స్థానికులు, పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా ప్రదీప్‌ని క్రిందకు దింపే ప్రయత్నం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సెల్ టవర్ దిగను అని ప్రదీప్ పట్టుబట్టాడు. దీంతో మండల జెడ్పీటీసీ శ్రీనివాస్.. ప్రదీప్‌తో ఫోన్లో మాట్లాడగా తనకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కలెక్టర్లు వచ్చి ఉద్యోగం ఇస్తానని హామీ ఇస్తేనే దిగుతానని పట్టుబట్టి కూర్చున్నాడు. సుమారు ఐదు గంటలు హల్చల్ చేయగా.. స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై హరీశ్‌లు వచ్చి సముదాయించడంతో ఎట్టకేలకు కిందికి దిగాడు.





మున్సిఫ్ కోర్టు విషయంపై ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి మాట్లాడే నైతిక హక్కు లేదు

నవతెలంగాణ-చేర్యాల

మున్సిఫ్ కోర్టు విషయం పై మాట్లాడే నైతిక హక్కు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి లేదని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. చేర్యాలకు మున్సిఫ్ కోర్టు తేవడంలో విజయం సాధించిన చేర్యాల ప్రాంత న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. గత రెండేండ్లుగా చేర్యాలకు మున్సిఫ్ కోర్టు రాకుండా నిర్లక్ష్యం వహించింది ఎమ్మెల్యే ముత్తిరెడ్డినే అన్నారు. రెండేండ్ల క్రితమే కోర్టు మంజూరు అయిందని, భవనాన్ని అప్పటి జిల్లా జడ్జి, సీపీ ని పిలిపించి భవనాన్ని పరిశీలిస్తున్నట్టుగా చేసి ఆ విషయాన్ని పక్కన పెట్టారన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళ్మిట్ట మండలాల న్యాయవాదులు కలిసి కోర్టు విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే అంటి ముట్టనట్లు గా, పట్టించుకోకుండా ఉండి న్యాయవాదులను కించపరిచే విధంగా తానే మున్సిఫ్ కోర్టు తెచ్చానని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో నేనే తెచ్చానని ఓట్లు అడిగే ప్రయత్నంలో ఉన్నారని, కాని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు.చేర్యాల రెవెన్యూ డివిజన్ అతి చిన్న సమస్యగా అభివర్ణించిన ముత్తిరెడ్డి ఆ రెవెన్యూ డివిజన్ సాధించి జీవో కాపీ తీసుకురావాలని సవాల్ విసిరారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి విషయంలో తన బినామీలకు కట్టబెట్టిన భూమిని మున్సిపాలిటీకి అప్పచెప్పే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకుంటే చేర్యాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, ఎర్ర బోస్ అశోక్, ముస్త్యాల ప్రభాకర్,బోయిని మల్లేశం, ఆర్. భాస్కర్, ఆముదాల నర్సిరెడ్డి, గొర్రె శ్రీనివాస్, పి. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై పోస్టుకు ఎంపికైన విట్టల్‌కు సన్మానం




నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన కళ్ళపల్లి విట్టల్ ఎస్సై పోస్టుకు ఎంపిక కావడంతో స్వగ్రామానికి చెందిన స్నేహితు లు, గ్లోరిస్ కంటి దావఖాన కరస్పాండెంట్ షడ్రాక్ ఆధ్వర్యంలో విట్టల్‌ను శాలువులతో గురువారం ఘనంగా సన్మానించారు. సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.. అనుకున్న లక్ష్యాన్ని సాధించిన విట్టల్ మరిన్ని ఉన్నత ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బాబు, శ్రీకాంత్, బీరప్ప, అమృతరావు లు పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు కూడా గొర్రెకల్ హనుమాన్ దేవాలయం వద్ద విటల్‌ను సన్మానించారు.

విద్యార్థులపై దాడి చేయడం ప్రజాస్వామికం

నవతెలంగాణ-జహీరాబాద్



విజ్ఞప్తి ఇవ్వడానికి వచ్చిన విద్యార్థులపై దాడి చేయడం అప్రజా స్వామికం అని కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది గోపాల్ అన్నారు. గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని టీఎస్పీఎస్సీ చైర్మెన్‌ని కలిసి మెమోరాండం ఇవ్వడానికి వచ్చిన అభ్యర్థులను పోలీసులు లాఠీచార్జ్ చేసి, అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోయిందనడానికి ఇది ఒక నిలువెత్తు ఉదాహరణ అన్నారు. అభ్యర్థుల భవిష్యత్తు కోసం వారి అభ్యర్థనను ప్రభుత్వం సాను కూలంగా పరిష్కరించాలన్నారు. అలాగే వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో వారికి మద్దతుగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

రత్నం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ బాల్‌రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కి చెందిన మాజీ ఎంపీటీసీ రత్నం జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి పాల్గొని రత్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు బషీర్, కౌన్సిలర్ బీరప్ప, శ్రీశైలం, యాదగిరి, శ్రీనివాస్, ఆది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడండి

నవతెలంగాణ-జోగిపేట



108 సేవల్లో నిర్లక్ష్యం వహించకుండా, సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడాలని జోగిపేట సీఐ నాగరాజు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా వచ్చిన 108 వాహనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పేద ప్రజల ప్రాణాలు కాపాడడంలో 108 సిబ్బంది ముందుండాలని ఆకాంక్షించారు. అంకిత భావంతో తమ విధులు నిర్వర్తించాలని సూచించారు. 108 సంస్థకి, సిబ్బందికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎస్సైలు గై పప్ప, మొగులయ్య, హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, 108 పైలెట్ కృష్ణమూర్తి, ఈఎంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలి



నవతెలంగాణ-కంది

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పొడగించాలని సీపీఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా గురువారం రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ ఎస్.మల్లయ్యకి మెమోరాండం అందజే శారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి ఎం.ఏ ఖాజా మాట్లాడుతూ.. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మూడ్రోజుల సమయం సరిపోవడం లేదని, గడువు తేదీ పెంచాలన్నారు. అర్హులైన పేదలను గుర్తించి గృహలక్ష్మి రుణ సదుపాయం అందించాలన్నారు. లేని యెడల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాంగిర్, శంకర్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

దేశం పట్ల భక్తి స్వభావం కలిగి ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్



దేశం పట్ల భక్తి స్వభావం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని కె వి కే సమన్వయకర్త స్నేహలత అన్నారు. బిడేకన్నె గ్రామంలో డీడీయస్ -కెవికె ఆధ్వర్యంలో గురువారం 'మేరీ మాటి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహలత మాట్లాడుతూ.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా.. 'మేరీ మాటి.. మేరా దేశ్ ద్వారా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. దేశం కోసం పోరాడే సైనికులు, ఉద్యమకారులు, రైతులు మన దేశానికి వెన్నెముక అన్నారు. అలాంటి వారికి ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. చివరగా శాస్త్రవేత్త శైలజ రైతులు, యువతతో ప్రతిజ్ఞ చేయించారు.

సాధారణ ఎన్నికలను తలపిస్తున్న..
భేల్ కార్మిక సంఘం ఎలక్షన్స్



- జోరుగా మద్యం పంపిణీ, విందులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

మహారత్న కంపెనీల్లో ఒకటైన భేల్(బీహెచ్ఈఎల్) పరిశ్రమ అధికార కార్మిక సంఘం ఎన్నికలు జనరల్ ఎన్నికలను తలపించే విధంగా తయారవుతున్నాయి. మద్యం, విందులతో కార్మిక ఓటర్లను ఆకర్షించే విధంగా కొన్ని కార్మిక సంఘాలు ముందుకు సాగుతున్నాయి. వీటిని చూస్తే భవిష్యత్తులో కార్మిక హక్కులను ఏ విధంగా కాపాడుతారన్న చర్చ జోరుగా సాగుతుంది.

బీహెచ్ఈఎల్ రామచంద్రాపురం యూనిట్లో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలు రేపు(శనివారం) జరగనున్నాయి. దీంతో గత కొద్ది రోజులుగా కార్మిక సంఘాల ప్రచారం జోరుగా సాగుతున్నది. కొన్ని యూనియన్‌లు కార్మికులను ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే.. ఇక వారు గెలిస్తే కార్మిక సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక సం ఘం ఎన్నికల్లో సైతం మద్యం, విందుల సంస్కృతి ఎటువైపు దారి తీస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనకు విరుద్ధంగా టౌన్షిప్‌లోని పలు కార్మిక సంఘం కార్యాలయాల వద్ద ఎటు చూసినా బహిరంగంగా మందు విచ్చలవి డిగా తాగుతున్నప్పటికీ భేల్ అధికారులు, విజిలెన్స్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పోలీసులు సైతం పట్టించుకోకపోవడం శోచనీయం. కార్మిక సంఘం ఎన్నికల్లో వారి వారి ప్రధాన ఎజెండాలను కార్మికులకు వివరించి ఓట్లు రాబట్టు కునే ప్రయత్నాలు చేయాలి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ప్రచారం జరుగు తుందన్న విమర్శలు ఉన్నాయి. మరి కార్మికుల సైతం ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మిక నేతలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించే సత్తా ఉండి ఉద్యమ నేపథ్యం కలిగిన కార్మిక సంఘాల ఎన్నుకోవడం వలన పరిశ్రమతో పాటు కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని పలువురు విశ్లేషకు లు అభిప్రాయపడుతున్నారు. కార్మికుల మధ్య చిచ్చుపెట్టేలా కులాలు, మతాలు, అసోసియేషన్లు, ప్రాంతాలవారీగా ఓట్లను రాబట్టేందుకు చేస్తున్న ప్రయత్నాల వల్ల తోటి కార్మికుల్లో వైవిధ్యం తీసుకువచ్చేలా ఉన్నాయి. ఒకే చోట పని చేసే కార్మికులు కార్మిక సంఘం ఎన్నికల వలన 'మా కార్మిక సంఘం గొప్పది మా కార్మిక సంఘం గొప్పది' అనుకుంటూ ఇరువురి మధ్య విద్వేషాలు సైతం చెల రేగుతున్నాయి. ఇక ఈ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు ప్రలోభాలకు లొంగి ఓటు వేస్తారా లేదా కార్మిక శ్రేయస్సుకోసం పనిచేసే కార్మిక సంఘానికి ఓటు వేస్తారో వేచి చూడాల్సిందే.

ప్రలోభాలకు లొంగొద్దు..



కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దు. నేడు మద్యం, విందుకు ఆశపడి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దు. నిరంతరం కార్మిక శ్రేయస్సుకు, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేసే సీఐటీయూను భేల్‌లో గెలిపించుకోవాలి.

-పెంటయ్య, సీఐటీయూ భేల్ యూనియన్ అధ్యక్షుడు



ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పెద్ద కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరిని ఓదార్చి ధైర్యం చెప్పారు. చిన్నవయసులో విష్ణు మృతి తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్దకు నూతనంగా విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేస్తుండడంతో.. మండల కేంద్రంలో నేటి(శుక్రవారం) ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ పుల్కల్ లైన్మెన్ సురేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పుల్కల్ గ్రామ ప్రజలు గమనించి సహకరించాలన్నారు.



నేషనల్ హైవేపై సన్మానాలా?

నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి రహదారిపై వందల వాహనాలతో సన్మానాలు చేసుకోవడం ఏమిటని పలువురు ప్రయాణికులు బీజేపీ నాయకులను ప్రశ్నించారు. మండల కేంద్రంలోని కౌడిపల్లి హైవే రోడ్డుపై దాదాపు 400 పైగా కార్లతో బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మెదక్ ధర్నాకు గురువారం బయలుదేరారు. ఈ క్రమంలో బీజేపీ కార్యకర్తలు కౌడిపల్లిలో రాజేందర్‌కు సన్మాన కార్యక్రమాన్ని హైవే రహదారిపై ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారరు. వందల వాహనాలతో రహదారి మొత్తం కాన్వాయ్‌తో నిండిపోవడంతో.. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు దాదాపు అరగంట పాటు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జిల్లాలో 30 యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ.. హైవే రోడ్లపై సన్మానాలు చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. కాగా స్థానిక ఎస్సై శివప్రసాద్ రెడ్డి సమాచారాన్ని తెలుసుకుని.. హైవే రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-సంగారెడ్డి, పటాన్‌చెరు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట, పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణాల సముదాయం ముందు గురువారం నిర్వహించిన ధర్నాలో జె.మల్లికార్జున్ పాల్గొని మాటాడారు. కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, నాలుగు లేబర్ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్పొరేట్ కేంద్ర బీజేపీ పభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచావుకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో



రైతులకిచ్చిన కనీస మద్దతు ద్వారా హామీ నేటికీ అమలు కాలేదన్నారు. రైతన్న అనుకూల ప్రభుత్వమని గొప్పలు చెప్పే బీజేపీ ప్రభుత్వానికి రైతన్నల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయిందన్నారు.2023- 24 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి హారుత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందన్నారు.దేశంలో ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి,అసమానతలు, ఆరోగ్య సంరక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోపోగా ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చే ఆర్థిక విధానాలను క్రూరంగా అమలు చేస్తుందన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ.. లేబర్ కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నదన్నారు. సామాజిక భద్రత, వృత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్లతో, పీఎఫ్, ఈఎస్ఐ



వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నదన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమలుకి తెస్తున్నదన్నారు. దీంతో సుమారు 40 కోట్ల మంది అసంఘ టితరంగ కార్మికులు ఈ లేబర్ కోడ్లతో అనాథలుగా మారనున్నాంని చెప్పారు. ప్రభుత్వ రంగ మౌలిక వసతులు సహజ వనరులను కార్పోరేట్లు లూటీ చేసే విధాన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీఐటీయూ నాయకులు బాగారెడ్డి, యాదగిరి, సురేష్, ప్రవీణ్, మహేష్, సువర్ణ, లక్కన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహబూబ్‌ఖాన్, ప్రసాద్, పటాన్‌చెరులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాగేశ్వంరావు, కోశాధికారి నర్సింహారెడ్డి, వాజీద్ అలి,రాజు, శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-వట్‌పల్లి

వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్ గ్రామానికి చెందిన ముదిరాజు కులస్తురాలు శ్రీలత, కురుమ కులానికి చెందిన రవి ప్రేమించుకుని 2021లో పెండ్లి చేసుకున్నారు. రెండు నెలలపాటు వారి వైవాహిక జీవితం సాఫీగానే సాగింది. అనంతరం అదనపు కట్నం కోసం భర్త రవి, అత్తమామలు లక్ష్మి రాములు శ్రీలతను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేశారు. ఈ విషయాన్ని శ్రీలత తన తల్లిదండ్రులకు చెప్పగా.. కాపురం లో చిన్న చిన్న కలహాలు వస్తుంటాయని, త్వరలోనే అన్ని సర్దుకుంటాయని సర్దిచెప్పారు. ఈ క్రమంలో వేధింపులు తగ్గకపోయేసరికి ఈ నెల 8న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్స నిమిత్తం ఆమెను హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతిచెందింది. కాగా తన కూతురు మరణానికి కారకులైన భర్త రవి, అత్తమామలపై కేసు నమోదు చేయాలని మృతురాలు తండ్రి శంకరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.



(ఫైల్)

మద్యానికి బానిసై.. అప్పు పుట్టకపోవడంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వట్‌పల్లి

మద్యానికి బానిసై.. అప్పు పుట్టకపోవడంతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన వట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్యాల గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మేడికుంద గ్రామానికి చెందిన కర్రెనోళ్ల శ్రీశైలం(35) ఈనెల 1న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు తెలిసిన వారి దగ్గర ఆరా తీయగా.. ఆచూకీ లభించలేదు. కాగా శ్రీశైలం ఎన్నోసార్లు ఇలా చెప్పకుండా వెళ్లి.. తిరిగి పది, పదిహేను రోజులకు ఇంటికి వచ్చేవాడు. ఈసారి కూడా అలాగే వెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు భావించారు. కానీ గురువారం ఉదయం దుద్యాల శివారులో చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని దుద్యాల గ్రామ సర్పంచ్ గుర్తించి.. మృతుని మృతదేహాన్ని గుర్తుపట్టాడు. వెంటనే మేడికుంద గ్రామస్తులకు సమాచాంన్ని చేరవేశాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జోగుపేట ప్రభుత్వా సుపత్రికి పంచనామా నిమిత్తం తరలించారు. తన భర్త మృతి పట్ల ఎవరి మీద అనుమానం లేదని.. తాగుడుకు బానిసైనందువల్లనే అప్పు పుట్టకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు మృతుని భార్య శిరీష ఫిర్యాదులో పేర్కొన్నది. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.



కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ-మెదక్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం మెదక్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. 2019 ఎలక్ట్రికల్ బిల్లు 2022 వాపస్ తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలని నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అసంగటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటితో సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమును ప్రవేశపెట్టాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం ఇలాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలన్నారు. ప్రజా పంపిణీ ద్వారా నిత్యవసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని, బీడీ కార్మికులందరికీ కనీస వేతనాల జీవోను పునరుద్ధరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలన్నారు. మోడీ ప్రభు త్వం సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని ఆరోపించారు. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ సంస్థలను సైతం నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతున్నదని, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందన్నారు. కులం మతం భాష ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిసున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ, నాయకులు గీత, లచ్చగౌడ్, షౌకత్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక : దేశ సంపదను కార్పొరేట్ ధనవంతులకు గంపగుత్తగా అమ్మేస్తూ వారి సేవలో తరిస్తున్న మోడీ ప్రభుత్వానికి దేశాన్ని పాలించే అర్హత లేదని, వెంటనే ప్రధాని మోదీ తన పదవి నుంచ ఇ వైదొలగాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జీ.భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి డిమాండ్ చేశారు. స్వాతంత్రానికి పూర్వమే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల్ని కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం వాటిని 4 లేబర్ కోడ్లుగా విభజించిందని, ఈ కోడ్లతో దేశవ్యాప్తంగా కార్మికులు



తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని పోచమ్మ దేవాలయం ఎదుట "సిఐటియు, ఏఐటీయూసీ, ఐద్వా, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్'ల ఆధ్వర్యంలో 'జాతీయ కార్మిక సంఘాల మహాధర్నా' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్విట్ ఇండియా పిలుపునిచ్చి నేటికి 81 ఏళ్లవుతుందని, కేంద్రంలోని బిజెపి సర్కారు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక,మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా "క్విట్ మోడీ -క్విట్ బిజెపి" అన్న నినాదంతో మోడీ సర్కార్ ను గద్దె దింపాలన్నారు.8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మికులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర సర్కారు స్కీములైన ఆశ, అంగన్వాడి,మధ్యాహ్న భోజనం, వీవోఏ,గ్రామ పంచాయతీ వర్కర్లు,ఇతర కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అసంఘటిత కార్మికులందరికీ సమగ్ర చట్టం చేసి పిఎఫ్, ఈఎస్ఐ,ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.లేకపోతే భవిష్యత్తులో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు ,ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, ఎలక్ట్రి సిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి, సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ భాస్కర్, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కొంగరి వెంకట మావో, అందె అశోక్, కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. అఖిల భారత కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం చేర్యాల మండల కేంద్రంలోని



అంగడి బజారు వద్ద రాజీవ్ రహదారిపై గంటపాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ 9 ఏండ్ల పాలనలో ప్రజలకు కార్మికులకు చేసింది శూన్యమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలచి కార్మికుల జీవితాలతో చెలగాటమా డుతున్నదని విమర్శించారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి కార్మికులకు ఉపాధి, భద్రత లేకుండా కార్మికుల రక్తాన్ని పీల్చుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్పొరేట్ మతోన్మాద దోపిడీ ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం ఏకమై కార్మిక హక్కులు సాధించడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు,ఏఐటీ యూసీ నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్లబండి నాగరాజు,ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, గూడెపు సుదర్శన్, తాడూరి వెంకట్ రెడ్డి, పోలోజు శ్రీహరి, కర్రె ఆంజనేయులు, గజ్జల సురేందర్, బోయిని మల్లేశం, మనేపల్లి కిష్టయ్య మల్లం అంజయ్య, ఈరు మల్లయ్య, తిగుల్ల పర్శరాములు, దాసరి చక్రపాణి, తిగుల్ల కనకయ్య,ఎ ర్రోళ్ల ప్రభాకర్, సుంచు మల్లయ్య, కోతి ఎల్లిషా, రాజేశ్వరి, మల్లవ్వ ప్రమీల, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్ పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో కార్మికులకు చేసింది ఏమి లేదన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ జాతీయ సహజ వనరులను,







ప్రభుత్వ రంగ సంస్థలలో కారు చౌకగా అమ్ముతూన్నారని ఆరోపించారు. డిజిల్ ,పెట్రోల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలను పిడిస్తున్నారని అన్నారు. అధికారం లోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. నేడు ఉన్న ఉద్యోగాలు ఉడగొట్టే విధంగా పరిశ్రమలన్నిటిని మూసివేస్తున్నదన్నారు. ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య,సమ్మయ్య, సదానందం మహేందర్, సంపత్,అనిల్, వెంకటేష్, అజయ్, వెంకటేశ్వర్లు, తిరుమల,నరసవ్వ,తదితరులు పాల్గొన్నారు.

ట్రైడెంట్ పరిశ్రమను ప్రభుత్వ పరంగా నడిపించాలి

మంత్రి హరీశ్‌రావుకు ఢిల్లీ వసంత్ విజ్ఞప్తి

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని కొత్తూరు(బి) గ్రామ పరిధిలోగల ట్రైడెంట్ చక్కర పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనపరచుకొని.. ప్రారంభించాలని మంత్రి హరీశ్‌రావుకు బీఆర్ఎస్ నాయకులు, రైతు ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి కార్యాలయంలో హరీశ్‌రావును కలిసి.. జహీరాబాద్ ప్రాంత చెరకు రైతులు సమస్యలను వివరించినట్టు ఢిల్లీ వసంత్ తెలిపారు. గానుగ ఆడించకపోతే చెరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని.. కాబట్టి పరిశ్రమలో క్రషింగ్ ప్రారంభించుటకు కావాల్సిన చర్యలు చేపట్టాలని మంత్రికి విన్నవించినట్టు చెప్పారు. ఈ విషయమై తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అనుకూలంగా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్టు తెలిపారు.

అందోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నాకే కేటాయించాలి

పార్టీ జిల్లా అధ్యక్షుడికి జెడ్పీటీసీ రమేష్ వినతి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ టికెట్ తనకే కేటాయించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్‌కు జెడ్పీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఖాదీరాబాద్ రమేష్ వినతి పత్రం అందజేశారు. గురువారం సంగారెడ్డి లోని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ను తన అనుచరులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేం డ్లుగా ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నానని, తాను కూడా స్థానికుడినే కాబట్టి అవకాశం కల్పిం చాలని కోరినట్టు చెప్పారు. నియోజకవర్గంలో గత రెండేండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ అందోల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తు న్నట్టు చెప్పారు. వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీగా సేవలందిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో తనకు పార్టీ పెద్దల సహకారం ఉందని, ఈసారి ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

నారాయణను సన్మానించిన ఎమ్మెల్సీ బండా ప్రకాష్

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పాల్వంచ నారాయణ ఇటీవల అమెరికా వెళ్లి గురువారం ఇండియాకు తిరిగి వచ్చారు. దీంతో హైదరాబాద్లోని అసెంబ్లీ వద్ద నారాయణను రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులిమామిడి రాజు, రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు నీలంమధు ముదిరాజులు శాలువాతో సత్కరిం చారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముదిరాజ్ కుల స్తులు ఏకతాటిపై ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్లకు సముచిత స్థానం కల్పింస్తుందన్నారు. ముదిరాజ్ కులస్తుల బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.



లర్నింగ్ లైసెన్స్ పంపిణీ చేసిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం, కొండాపూర్ మండలానికి చెందిన యువతీ యువకులకు తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని తన కార్యాలయంలో లర్నింగ్ లైసెన్స్‌లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ ప్రతి ఒక్కరికీ ఉండాలని సూచించారు. లర్నింగ్ లైసెన్స్ అందుకున్న యువతీ యువకులు సంతోషం వ్యక్తం చేశారు. మంచి ఆలోచనలతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ పంపి ణీ చేస్తున్న చింతా ప్రభాకర్‌కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా 350 మందికి లర్నింగ్ లైసెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి, సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్.వె ంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు,జెడ్పీటీసీలు,పార్టీ మండలాధ్యక్షులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.51వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి జోగిపేట 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు తన వంతు సహకారంగా రూ.51,111 వేలు అందించారు. జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కౌన్సిలర్ నివాసానికి వెళ్లి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని గురువారం కోరారు. ఇందుకు కౌన్సిలర్ వెంటనే స్పందించి సాయం చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమారస్వామి,వెంకటేశం, మల్లేశం,లక్ష్మణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన నీలం బిక్షపతి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ నూతన తహసీల ్దారుగా బాధ్యతలు చేపట్టిన సురభి గౌరీ వాత్సల్యను అమీన్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు, బంధం కొమ్ము సమ్మక్క సారాల మ్మ దేవాలయం కమిటీ నిర్వాహకులు, కార్మిక నాయకులు నీలం బిక్షపతి గురువా రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఆదర్శ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఎల్‌ఐ జి కాలనీలో గల శారద మహిళా మండలిలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సర్కిల్ మరియు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, మహిళ సంఘాల నాయకు రాలు, కాలనీ సొసైటీ సభ్యులు, బీఆర్ఎస్ యువ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతినగర్ డివిజన్‌ను ఆదర్శ రెడ్డి దంపతులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖస ంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎల్ఐజి కాలనీలో మండల్ పరిషద్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలను పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ అనుబంధ అధ్యక్షులు, మహిళ సంఘాల నాయకులు, కాలనీ అధ్యక్షులు డైరెక్టర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అడ్డుపడితే సహించబోం

నవతెలంగాణ-అమీన్‌పూర్



పటేల్‌గూడ గ్రామాభివృద్ధికి నిరంతరం పని చేస్తూ.. గ్రామంలో, కాలనీల్లో ఎలాంటి సమస్యలు లేకుండా కష్టపడుతున్న తమపై కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తూ, గ్రామాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని పటేల్‌గూడ సర్పంచ్ ఈర్ల నితిషా హెచ్చరించారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్ సహాయ సహకారాలతో పటేల్‌గూడ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది వ్యక్తులు.. కనీసం మహిళా ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా తనపైన, తన కుటుంబం పైనా లేనిపోని వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఏది ఏమైనా అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది లేదని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. దమ్ముంటే వ్యక్తి గత ఆరోపణలు మానుకొని గ్రామాభివృద్ధికి ముందుకు రావాలన్నారు.సమావేశంలో పలువురు గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఫసల్వాదిలో హెల్త్ సెంటర్ భవనానికి భూమిపూజ




నవతెలంగాణ-సంగారెడ్డి

మండలంలోని ఫసల్వాది గ్రామంలో హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి సర్పంచ్ పట్నం నిర్మలాదేవి మాణిక్యం కొబ్బరికాయ కొట్టి గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యంతో పాటు ఏపిఎం వెంకటేష్, ఏఎంసీ డైరెక్టర్ చింతల సాయన్న ,మాజీ సర్పంచ్ సాయమ్మ, గ్రామ మత్స్యశాఖ అధ్యక్షులు వెంకటేశం, వార్డ్ మెంబర్లు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు సంగారెడ్డిలో నేడు(శుక్రవారం) వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి రెవిన్యూ, గ్రామీణ అభివృద్ధి, బిసి, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేడు మంత్రి సంగారెడ్డిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని, ఆయా కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సంబంధిత అధికారులు ప్రణాళికతో చేయాలన్నారు. గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీని పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. మార్చిలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలలో జమ చేసేలా సంబంధిత అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి ఆయా ప్రజాప్రతినిధులందరికీ సమాచారం అందజేసి ఆహ్వానించాలన్నారు. కార్యక్రమానికి విచ్చేయు ప్రజాప్రతినిధులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అందరూ కోఆర్డినేషన్‌తో పనిచేసి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, డిఆర్‌ఓ నగేష్, జెడ్పి సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీని వాసరావు, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారి శ్రీనివా స్, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సూర్యరావు, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

గీతమ్ ఐఈఐ విద్యార్థి విభాగం ప్రారంభం



- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఈఐ తెలంగాణ విభాగం అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి
- ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ రామేశ్వరరావు, ఐఎస్ఎన్ రాజు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో 'ద ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) విద్యార్థి విభాగాన్ని' గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఐఈఐ తెలంగాణ విభాగం అధ్యక్షుడు బి.బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ (ఈఎస్‌సీఐ) డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు, ఐఈఐ పరిశోధన- అభివృద్ధి విభాగం జాతీయ అధ్యక్షుడు ఐ.సత్యనారాయణ రాజు ఆత్మీయ అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐఈఐ విద్యార్థి విభాగం సభ్యత్వం ప్రాముఖ్యత, ఒనగూరే ప్రయోజనాలు గురించి బ్రహ్మారెడ్డి వివరించారు. ఐఈఐని 1920లో స్థాపించారని, మనదేశంలో 15 ఇంజనీరింగ్ విభాగాలలో ఎనిమిది లక్షల మంది సభ్యులతో 25 కేంద్రాలు ఉన్నాయని, 2,100 విద్యార్థి విభాగాలు దీనికి అదనమన్నారు. ఐఈఐ విద్యార్థి విభాగంలో సభ్యత్వం ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలను డాక్టర్ రామేశ్వరరావు వివరించడంతో పాటు ఈఎస్‌సీఐ కార్యకాలను, ఇప్పటి వరకు పొందిన ప్రతిష్టాత్మక అవార్డుల గురించిన ఓ వీడియోను ఆయన ప్రదర్శించారు. పరిశోధనలను చేపట్టే విద్యార్థులను ఐఈఐ ప్రోత్సహిస్తుందని, తగిన నిధులను కూడా మంజూరు చేస్తుందని డాక్టర్ సత్యనారాయణ రాజు భరోసా ఇచ్చారు. ఐఈఐతో తనకున్న 25 ఏళ్ల అనుబం ధాన్ని, విద్యార్థిగా ఉన్నప్పుడు ఉత్తమ పత్ర సమర్పణకు గాను పొందిన బంగారు పతకం వివరాలను ఈ సందర్భంగా గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీఆర్ శాస్త్రి గుర్తుచేసుకున్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ అతిథులను స్వాగతించగా, ప్రొఫెసర్ ఈశ్వర్ వందన సమర్పణతో ముగిసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీటెక్ అధ్యాపకులు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

కార్మికులకు రూ.26వేల కనీస వేతనమివ్వాలి

- కార్మికుల మహా ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు

నవతెలంగాణ-జహీరాబాద్



కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిర్వహించిన ధర్నాలో సాయిలు పాల్గొని మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు రాక అనేక రకాల ఇబ్బందులకు కార్మికులు గురవుతున్నారని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రకంగా కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం కొంతమంది పెట్టుబడుదారులకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ.. కోట్లాది మంది కార్మికుల ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయన్నారు. తక్షణమే కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.మహిపాల్, రాజిరెడ్డి, యశోదమ్మ, రాములు, కిష్టయ్య, చంటి, శ్రీనివాస్ నందమ్మ, గౌరమ్మ సుమన్, సంగమేష్, లక్ష్మణ్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు అనిల్ కుమార్ పరామర్శ



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తల్లిదండ్రులు మృతి చెంది అనాథలుగా మారిన చిన్నారుల కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిపికె ఫౌండేషన్ చైర్మెన్ గాలి అనిల్ కుమార్ గురువారం పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని రెడ్డి ఖానాపూర్, పల్పనూరు, గుండ్లమచునూర్, కొనంపేట్, వడ్డేపల్లి, ఎల్లమ్మగూడా గ్రామాల్లో తల్లితండ్రులను కోల్పోయి అనాథులుగా మారిని చిన్నారులను పరామర్శించి.. ఒక్కో కుటుంబానికి పదిహేను వేల రూపాయల చొప్పున అందజేశారు. అంతేకాకుండా వారికి ఉన్నత చదువుల నిమిత్తం అవసరమయ్యే ఖర్చులను కూడా తామే భరిస్తానని హామీ ఇచ్చారు. అనాథ కుటుంబాలను ప్రభుత్వం కూడా ఆదుకోవాలని కోరారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎస్ఆర్ ఫండ్‌ను జిల్లా అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గత 9 ఏండ్ల పాలనలో చేసింది ఏమి లేదన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, మహిళా కాంగ్రెస్ నియో జకవర్గ కో కన్వీనర్ సుజాత, సత్యం, వెంకటేశం, దేవేందర్, సామా గౌడ్, సందీప్, మణిదీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌తో కలిసి నూతన అంబులెన్స్‌లు, అమ్మ ఒడి వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నూతనంగా మూడు అంబులెన్స్, మూడు అమ్మ ఒడి వాహనాలను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావులకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ పెంటా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకల్ సుభాష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయకుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దీన్, జహీరాబాద్ మండల అధ్యక్షులు నారాయణ కురుమ తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో గురువారం 300 మంది లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులను రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తంతో కలసి ఎమ్మెల్యే మాణిక్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. బీసీబంధు పథకం ద్వారా కులవృత్తుల వారికి ప్రభుత్వం లక్ష రూపాయలు సాయం చేస్తూ ఆదుకుంటున్నదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టలేదన్నారు. కాగా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ఎప్ప టికప్పుడు సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు విజయ మోహన్‌రెడ్డి, స్వప్న భాస్కర్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మంకల్ సుభాష్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, బీఆర్ఎస్ పట్టణ, మండలాల అధ్యక్షులు రవీందర్, సయ్యద్ మొహిఉద్దీన్, తట్టు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమీన్‌పూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈర్ల దేవానంద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పటేల్‌గూడ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఈర్ల నితిషా శ్రీకాంత్, ఉప సర్పంచ్ పసుల జానేశ్వరి మరియు పాలకవర్గ సభ్యులతో కలసి ఆయన గురువారం పర్యటిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఒక వైపు ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తూ.. తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తుండడం శోచ నీయమన్నారు. కొందరు వ్యక్తులు సర్వే నంబర్ 12లో దాదా పు 15 వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేసి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామపంచాయతీ నుంచి పలుమార్లు రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాదా రులకు నోటీసులు జారీ చేసి కబ్జాలను అరికట్టడం జరిగిందన్నారు. దీన్ని కొందరు కబ్జాదారులు రాద్ధాంతం చేస్తూ.. వారి అక్కసును వెళ్లగక్కుతూ, తమపై వ్యక్తిగతంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరెన్ని జిమ్మి క్కులు చేసినా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూసుకోవడం తమ బాధ్యతగా భావిస్తామన్నారు. కబ్జాదారులపై భూకబ్జా కేసులు నమోదు అయ్యాయని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పటేల్ గూడ సర్పంచ్ ఈర్ల నితిషా శ్రీకాంత్, ఉప సర్పంచ్ పసుల జానకీ జానేశ్వర్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, వివిధ కాలనీల వాసులు సమావేశంలో పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన తొమ్మిదో విడత హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి కోరారు. మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీ, 13వ వార్డు బసవేశ్వర కాలనీలలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజలకు టీపీఆర్ మొక్కలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేండ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయక త్వంలో హరితహారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడంతోపాటు.. ఖాళీ స్థలాలు పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వ్యాప్తంగా ప్రతి కాలనీలో హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, బోయిని బాలరాజు, లావణ్య శశిధర్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, కోఆప్షన్స్ సభ్యులు యునుస్, తదిదారులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రయివేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్వాల్ హరికృష్ణా రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆమోదిత పాఠశాలలు(ట్రస్మ) సంఘం జిన్నారం మండలాధ్యక్షుడిగా హరికృష్ణా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని కెవిఆర్ హైస్కూల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రయివేటు పాఠశాలల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఉమ్మడి జిన్నారం మండల పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా కొత్వాల్ హరిక ృష్ణారెడ్డిని, జనరల్ సెక్రటరీగా ప్రభు కుమార్, ట్రెజరర్‌గా లోకనాథంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్లు వెంకట రావు, సుకృత్ కుమార్, ఉదయ భాస్కర్ రెడ్డి, నాగబాబు, సింహాచ లం, శ్రీనివాసరావు, రాఘవరెడ్డి, ఉమామహేశ్వరరావు, జావిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరిన గృహలక్ష్మి దరఖాస్తుదారులు





నవతెలంగాణ-న్యాల్‌కల్

గృహలక్ష్మి పథకానికి చివరి రోజు కావడంతో దరఖాస్తుదారులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం బారులు తీరారు. ఉదయం నుంచే కార్యాలయానికి చేరుకుని లైన్‌లో నిలబడ్డారు. కాగా చాలా మందికి ఇప్పటికీ కుల, ఆదాయ సర్టిఫికేట్లు రాలేదని.. కాబట్టి ఈ పథకం దరఖాస్తు గడువును పొడగించాలని కోరారు. కాగా గురువారం 39 గ్రామాల ప్రజల నుంచి పంచాయతీ సెక్రెటరీలు దరఖాస్తులు స్వీకరించారు. పంచాయతీ సెక్రెటరీలు రవీందర్, ఈశ్వర్, చరణ్ రాజ్, గాయత్రి, శిల్ప తదితరులు ఉన్నారు.

ఝరాసంగం : మండల పరిధిలోని 33 గ్రామపంచాయతీల లబ్ధిదారులు గృహలక్ష్మి పథకానికి 1150 దరఖాస్తులు చేసుకున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుజాత పేర్కొన్నారు. 9, 10 తేదీలలో 1371 మంది లబ్ధిదా రులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ పథకానికి రెండు రోజులు మాత్రమేటా సమయం ఇవ్వడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రాల కోసం మీసేవా కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. కుల ధ్రువీకరణ పత్రాలు లేక మరికొంతమంది లబ్ధిదారులు ఇక తమకు గృహ లక్ష్మీ పథకం వర్తించదేమోనని వెనుదిరిగిన పరిస్థితులు నెలకొన్నాయి. మరికొన్ని రోజులు దరఖాస్తులు స్వీకరించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జోగిపేట : రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకానికి గురువారం చివరి తేదీ ఉండడంతో అందోల్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు జోగిపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 1546 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్టు అందోల్ ఎంపీడీవో సత్యనారాయణ, జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతిలు తెలిపారు. అందోల్ మండలంలో 1220 మంది, మున్సిపాల్టీలో 326 మంది దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. గురువారం చివరి రోజు కావడంతో ఉదయం నుంచి కార్యాలయాలలో లబ్ధిదారులు దరఖాస్తుల కోసం ఎగబడ్డారు. లబ్ధిదారుల దరఖాస్తులను కౌంటర్లను ఏర్పాటు చేసి అధికారులు స్వీకరించారు. సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు వారు తెలిపారు.





మునిపల్లి : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలకు సంబంధించి సుమారు 1149 మంది నుంచి గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరించనట్టు ఎంపీడీవో హరి నందన్ రావు తెలిపారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు.



'డబుల్' ఇండ్ల సాధనకు బీజేపీ ఛలో మెదక్

నవతెలంగాణ-సంగారెడ్డి

పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలనే డిమాండ్‌తో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 'ఛలో మెదక్' కార్యక్రమానికి బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి 100 వాహనాలతో వేయిమంది కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేశ్ పాండే మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలలలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, బీజేపీ నాయకులు డాక్టర్ రాజు గౌడ్, వెంకట నరసింహారెడ్డి, మందుల నాగరాజ్, కసినివాసు, సురేందర్, దోమల విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, ఎల్లయ్య, ప్రశాంత్ , శ్రీనివాస్, అంబాదాస్, అనిత, మాణిక్ రావు, శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అంతారం గ్రామపంచాయతీకి రెండున్నర గుంటల భూమి దానం

దాతలు శంకర్, శ్రీకాంత్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ అశోక్ గౌడ్

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండలంలోని అంతారం గ్రామ పంచాయతీ భవనానికి రెండున్నర గుంటల భూమిని చిలపిచేడ్ గ్రామానికి చెందిన కల్వగూరు శంకర్ (నవతెలంగాణ విలేఖరి), సోమక్కపేట గ్రామానికి చెందిన రామగోని శ్రీకాంత్ గౌడ్‌లు సర్వేనెంబర్ 260లోని తమ సొంత భూమిని దానం చేశారు. అంతారం గ్రామపంచాయతీ భవనానికి భూమి దానం చేయడం పట్ల సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ జక్కపల్లి అశోక్ గౌడ్ మాట్లాడుతూ అడగ్గానే రెండున్నర గుంటల భూదానం చేసినందుకు దాతలు శంకర్, శ్రీకాంత్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా

కార్మికులు విధుల్లో చేరుతున్నట్టు ఎంపీడీవోకు సమ్మె విరమణ నోటీసు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మనోహరాబాద్ మండల కేంద్రంలో పంచాయతీ ఉద్యోగులు కార్మికులు చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్టు గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ గురువారం తెలిపారు. పంచాయతీ కార్మికులు గత 34 రోజులుగా నిరవధిక సమ్మె చేశారని సమ్మె విరమిస్తేనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం తరఫున పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించినట్లు పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరి రెడ్డికి తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ కార్మికులు విధుల్లో చేరుతున్నట్టు ఆయన తెలిపారు. సర్కారు తగిన విధంగా స్పందించకుంటే మళ్లీ సమ్మెకు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి అంజయ్య రమేష్ రాములు శ్రీకాంత్ మైసమ్మ శ్యామల శంకర్ సత్యనారాయణ యాదగిరి దేవమ్మ బాలమణి శోభ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- బీసీ బంధు నిరంతర ప్రక్రియ
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెదక్ కలెక్టరేట్ ప్రాగణంలో మెదక్ నియోజకవర్గంలోని మెదక్ అర్బన్, మెదక్ రూరల్, పాపన్నపేట, నిజాంపేట్ రామాయంపేట్, రామాయంపేట అర్బన్, చిన్న శంకరంపేటకు చెందిన లబ్దిదారులకు చెక్కులను కలెక్టర్ రాజర్షి షాతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో దశల వారిగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టుల ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు రైతు బంధు, రైతు భీమా పథకాలు రైతులకు చేరువ చేసినట్లు తెలిపారు. ఉపాధి కల్పన కోసం దళిత బంధు పథకం కింద దళితులకు రూ. 10 లక్షలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. మైనారిటీ, ఇతర వర్గాలతో పాటు కుల వృత్తులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న బీసీలకు వృత్తిలో మరింత అభ్యున్నతి సాధన కోసం రూ.లక్ష ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో గ్రామ, వార్డుల్లో కొంత మందిని ఎంపిక చేశామని, దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రతి నెల 300 మందికి ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వాలు అభివృద్ధిని పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్దే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పతకాలు పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్య రంగం అభివృద్ధిలో అనేక మార్పులు తీసుకొచ్చినట్టు తెలిపారు. అనేక రెసిడెన్సియల్ స్కూల్స్, వైద్య కళాశాలలను ఏర్పాటుచేసి పేదవారికి విద్య, వైద్యం అందిస్తుందని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం క్రింద 2500 ఇండ్లు కట్టడం జరిగిందని, ఇంకా 3 వేల ఇండ్లు ఇచ్చే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. గృహలక్ష్మి పథకం సైతం నిరంతరం కొనసాగుతుందన్నారు. కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడానికి రూ. లక్ష చొప్పున 274 మందికి చెక్కులను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ, ఇతర రంగ కార్మికులు లేబర్ కార్డు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, అదనపు కలెక్టర్ రమేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, బిసి సంక్షేమ అధికారి శంకర్, పీఏసీఎస్ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గృహ లక్ష్మి కోసం దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ - నార్సింగి



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ లక్ష్మి పథకానికి నార్సింగి మండల వ్యాప్తంగా అనూహ్య స్పందన వచ్చింది. గురువారంతో తొలి దశ దరఖాస్తులు ముగియనుండడంతో మండలంలో మీ సేవా, ఆన్లైన్ సెంటర్‌లు రద్దీగా కనిపించాయి. మంత్రి గంగుల కమలాకర్ తెల్ల కాగితంపై దరఖాస్తు చేసిన పరిగణలోకి తీసుకుంటామని ప్రకటించినా మండల ప్రజలు ఆదాయ ధృవీ కరణ, నివాస ధృవకరణ, కుల ధృవీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఎగబడ్డారు. ఎంపిడిఓ కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తు చేసుకోవడానికి భారీగా క్యూ కట్టారు. పలు గ్రామాల నుంచి గృహలక్ష్మి దరఖాస్తులు 569 వచ్చినట్లు ఎంపీపీ సబితా మీడియాతో తెలిపారు. ఇందులో భాగంగా భీంరావు పల్లి గ్రామం నుంచి 8 దరఖాస్తులు రాగా, నర్సంపల్లి 99, నార్సింగి పట్టణం 238, పెద్ద తండా 37. సంకాపూర్ నుంచి 6, శేరిపల్లి 83, వల్లూరు 33, జప్తి శివనూర్ 65 దరఖాస్తులు రాగా, మొత్తం 569 గృహలక్ష్మి దరఖాస్తులు అందినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు అందిస్తున్నందుకు మండల ప్రజల తరపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీపై వచ్చిన తహసీల్దార్‌కు డీలర్ల సన్మానం

నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



సిద్దిపేట నుంచి మనోహరాబాద్ మండలానికి బదిలీపై వచ్చిన తహసిల్దార్ శ్రీనివాసరావును మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. గురువారం మండలంలోని రేషన్ డీలర్ల సమావేశాన్ని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేషన్ సరుకులను ప్రజలకు సజావుగా అందించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని తహసిల్దార్ సూచించారు. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా ప్రజల నుంచి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా వంపిణీ చేపట్టాలని ఆదేశించారు. రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పొట్టి అజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గుపా ల ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్లు తహసీల్దార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ కుమార్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెద, బచ్చు రాజు పల్లి, వెంకటాపూర్ కె,నస్కల్,గ్రామాలలో ఉన్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలని గురువారం ఏఎన్ఎంలు ఆరోగ్య ఉప కేంద్రాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల నోటిఫికేషన్ రద్దు చేసి రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఎన్ఎంలను గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు రమ్య అనిత, మంజుల, గౌరీ, సలోని, నిర్మల, రమ, బాలమని, అర్చన, సప్నా అంజలి, రేణుక, కళ్యాణి, పాల్గొన్నారు,

విధులలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

డీఆర్‌డీఓ శ్రీనివాస్



నవతెలంగాణ-చేగుంట : మహిళా సమాఖ్య అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని డిఆర్డిఓ శ్రీనివాస్ హెచ్చరించారు. మండల మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలకు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘం పటిష్టంగా ఉండాలని, బ్యాంకు లింకేజీ లు, టార్గెట్లు, ప్రతి నెల వారీగా జరగాలని, గ్రూపులలో డబ్బులు తీసుకుని కట్టని వారి పట్ల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, పుస్తక నిర్వహణ సక్రమంగా జరగాలన్నారు. ఆర్థికంగా మహిళలు ఎదగాలని, అప్పుడే మహిళా సంఘులు అభివృద్ధి చెందినట్లన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ భీమయ్య, డిపిఎంలు ప్రకాష్, మోహన్, కెనాడి, శ్రీనిధి మేనేజర్ వెంకటేశ్వర్లు, ఏపీఎంలు లక్ష్మి నరసమ్మ, సీసీలు రామస్వామి, స్వామి, అంజ్యా నాయక్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరితమైన వాగ్దానాలను నమ్మొద్దు

మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్

నవతెలంగాణ- కొల్చారం



సీఎం కేసీఆర్ ఇచ్చే మోసపూరితమైన వాగ్దానాలను ఎవరు నమ్మవద్దని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్ అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పోతంశెట్టిపల్లి చౌరస్తా మీదుగా మెదక్‌కు వెళ్తున్న క్రమంలో మండల శాఖ అధ్యక్షుడు పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఘనస్వాగతం పలికారు. అనంతరం మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల పాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి, రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, చంద్రశేఖర్, హరీష్, భాస్కర్, ప్రకాష్, బిక్షపతి, మంగలి లింగం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని నవాబ్ పేట్ గ్రామంలో గురువారం జరిగిన కొత్త పీర్ల ఉత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీం, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, ఎన్ ఎస్ యు ఐ మెదక్ జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే సబ్బండ వర్గాల ప్రజల మధ్య ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో హస్తాల్పూర్ గ్రామంలో పెద్ద నరసయ్య మృతి చెందగా మృతునికి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి, మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని చేరిలా గ్రామంలో పున ప్రతిష్టిస్తున్న మల్లన్న దేవాలయ అభివృద్ధికి యాదవ సంఘం వారికి రూ.70 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బీఆర్ఎస్ ప్రభుత్వం మాట్లాడేది ఒకటని, చేసేది మరొకటన్నారు. రానున్న నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే సబ్బండ వర్గాల ప్రజల మధ్య ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ వర్ధన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ కృష్ణ జీతయ్యగారి కృష్ణ నిరంజన్ రెడ్డి కాషా లక్ష్మీనారాయణ, కురుమ లక్ష్మయ్య నాగరాజు సాయిలు రాజు రామా గౌడ్ మల్లేష్ కిష్టయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-మెదక్



జిల్లాలోని తూప్రాన్, రామాయంపేట మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కోరారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రెండే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉండడం వల్ల అనేక మంది విద్యార్థులు డిగ్రీ చదివేందుకు దూర ప్రయాణం చేయలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారన్నారు. తూప్రాన్, రామాయంపేట పట్టణాల్లో డిగ్రీ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు ఇంటర్‌తోనే ఆపేస్తున్నారని, పై చదువులు చదవడానికి ప్రైవేట్ కళాశాలలకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తూప్రాన్ పట్టణంలో మూడు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయని, పై స్థాయి చదువుకు వెళ్లాలంటే వేలల్లో ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఉంద న్నారు. సీఎం కేసీఆర్ తూప్రాన్ పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు స్థలాన్ని కూడా కేటాయించక పోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అలాగే రామాయంపేట మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక అనేకమంది విద్యార్థులు చాలా దూరమైన సిద్దిపేట, కామారెడ్డి వెళ్తున్నారని లేదంటే చదువు మానేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ చొరువ తీసుకొని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. తూప్రాన్, రామాయంపేట మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నవీన్ పాల్గొన్నారు.

నాసిరకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు

బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

నవ తెలంగాణ-నర్సాపూర్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ విషయంలో .రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని. బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాసిరకంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 91 వేల ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు కేవలం 35 వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేశారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 9 వేల కోట్లు ఇవ్వగా వాటితో తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఖర్చు పెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో మూడున్నర కోట్ల ఇండ్లు కట్టించారన్నారు. కెసిఆర్ మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప పనులు మాత్ర తంగేళ్లు దాటడం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సాపూర్‌లో 500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. 500 ఇండ్లకు లబ్ధిదారుల నుంచి రెండువేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎన్నికల సమయం వరకు సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయరన్నారు. మాయ మాటలతో మోసం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంతకుముందు ఈటెల రాజేందర్ కు ఘన స్వాగతం పలికి నర్సాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మహా ధర్నాకు తరలిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్:



అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్న బీజేపీ మహాధర్నాకు గురువారం మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో పలు వాహనాలలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఇవ్వకుండా ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గృహలక్ష్మి పథకం పేరుతో మరోసారి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మంగలి కృష్ణ ఓబిసి అధ్యక్షులు బండల శ్రావణ్ కుమార్ నాయకులు దమ్ము సాయిలు కిషన్ సురేష్ సంగమేశ్వర్ సుధాకర్ కుమార్ అంజయ్య, లక్ష్మయ్య రాజు పటేల్ నర్సింలు కిరణ్ అనిల్ వెంకయ్య రాములు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు.

ఎంపీపీ సమావేశానికి ప్రజాప్రతినిధుల గైర్హాజర్

నవతెలంగాణ-నిజాంపేట



మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు గైర్హాజర య్యారు. మండల వ్యవసాయ అధికారి సతీష్ వ్యవసాయ శాఖకు సంబంధించిన విషయాలు తెలిపారు. విత్తనాలు, యూరియా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం మహిళ గ్రూపులకు సంబంధించి మండలంలోని మొత్తం 573 మహిళా సంఘాలు ఉన్నాయని. దీనిలో 6188 మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు 79సంఘాలకు రూ.5.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. అదేవిధముగా స్త్రీ నిధి 31 సంఘాలకు రూ.40లక్షలు అందించామన్నారు. అనంతరం వెటర్నరీ,విద్యుత్,మిషన్ భగీరథ,శాఖల అధికారులు వారి వారి శాఖల వివరాలు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అందే ఇందిరా, ఇంచార్జ్ ఎంపీఓ గిరిజరాణి, వ్యవసాయ అధికారి సతీష్, సీనియర్ అసిస్టెంట్ వినయ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర సేనా రెడ్డి, నిజాంపేట సర్పంచ్ అనూష, ఎంపిటిసి లహరిరెడ్డి, బాల్రెడ్డి, సురేష్, భాగ్యలక్ష్మి, కల్వకుంట సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, సర్పంచులు గేమ్సింగ్, అనిల్ కుమార్, కో ఆప్షన్ గౌస్, ఆర్ ఐ గంగాధర్ గౌడ్,మిషన్ భగీరథ ఎఈ బిక్షపతి, ఇరిగేషన్ ఆఫీసర్ శరత్,హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి, ఐసిడిఎస్ లక్ష్మి, ఏపీఎం వెంకటస్వామి, వెటర్నరీ డాక్టర్ సుధాకర్, ఆర్టీసీ కిషన్, బీట్ ఆఫీసర్ రాము,వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు

నవతెలంగాణ-నార్సింగి



ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని, రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎన్నం లింగారెడ్డి తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఆయిల్ ఫాం సాగు చేయవచ్చని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగును ప్రోత్సహించేందుకు మూడు సంవత్సరాల సబ్సిడీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆయిల్ ఫాం మొక్కలు ఒక్కసారి నాటితే సుమారు 30, 40 ఏళ్ల వరకు దిగుబడి వస్తాయని, దిగుబడి మొదలైతే రైతుకు నిరంతరాయంగా ఆదాయం వస్తూనే ఉంటుందన్నారు. డిమాండ్ ఉన్న పంట కావడంతో మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ప్రభుత్వం జిల్లాలను ఆయిల్ ఫాం సాగుకు ఎంపిక చేసి నీటి వసతి కలిపిస్తున్నదని, ఆసక్తి ఉన్న రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి వారి సలహా సూచన మేరకు సాగు చేయవచ్చున్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఎన్ఎస్‌యుఐ మెదక్ జిల్లా అధ్యక్షులుగా హర్షవర్ధన్ ఎన్నికైనందున గురువారం నర్సాపూర్ పట్టణంలోని రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన హర్షవర్ధన్ ను, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ వెంకటేష్, పిసిసి మైనార్టీ సెల్ కార్యదర్శి హకీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్, నాయకులు ధన్సింగ్, నరసింహులు, అల్తాఫ్, సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిలిపిచెడ్



మండలంలోని శీలం పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా కిడ్నీలు ఫెయిల్ అయిన ఎండి. పాషాకు శీలంపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు రాజేందర్ రెడ్డి రూ.13వేలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన వంతు సహాయంగా బాధితుడు పాషా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో భగవంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, సాయిరెడ్డి, దుర్గరం, శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చేగుంట : ఎస్సైగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన హరీష్ గౌడ్‌ను గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, ఇబ్రహీంపూర్ మాజీ పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, వడ్డేపల్లి నర్సింలు, వెంకటేశంలు సన్మానించారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యం అని, వ్యాధులు వచ్చి ఆసుపత్రులలో డబ్బులను వృధా చేసుకునే కంటే వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని జీఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ సూచించారు. జి యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.ఆర్ హాస్పిటల్‌ల ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలం రామాయంపల్లి గ్రామంలోని ఇండస్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జి.యం.అర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ హైవే ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, జి.యం.అర్ ప్రతినిధులు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కంపెనీలో పనిచేసే 170 మంది కార్మికులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం సి.ఎం.ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ స్వర్ణలు ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహభాగ్యం, రోగాలు వచ్చిన తరువాత ఆసుపత్రుల చుట్టూ తిరిగి డబ్బులు వృధా చేసుకోడం కంటే ముందే రోగాలు రాకుండా జాగ్రత్తలు పాటిస్తే మంచిదన్నారు. ఇండస్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ ఆర్ వాహిద్ మాట్లాడుతూ జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సి.యం.ఆర్ హాస్పిటల్ పిఆర్ఓ దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.అర్ హాస్పిటల్ అనుసంధానంతో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరలను నిర్వహిస్తామని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతు దాదాపుగా 170 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్. జి ఎం.ఆర్ పోచంపల్లి ఎక్స్ ప్రెస్ హైవే లిమిటెడ్ మేనేజర్ పరందామన్, అడ్మిన్ హెచ్.ఆర్ సతీష్ కుమార్ పట్నాయక్, సూపర్వైజర్ సాయి బాబా, రక్ష సెక్యూరిటీ సిబ్బంది రామకృష్ణ, మల్లేష్, శ్రీనివాస, కార్మికులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- చేగుంట



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం సీఎంఆర్ కాలనీలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ నమోదు కార్యక్రమంపై విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి ఓటు అంటే ఏమిటో అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. చక్రవర్తి, ఆర్ఐ యాదగిరి యాదవ్, అధ్యాపకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడి రాజీనామా

నవతెలంగాణ- కొల్చారం



మండలంలోని పైతర గ్రామ బీజేపీ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్ తన పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో నియంతృత్వ పోకడ, సమన్వయ లోపం ఉండటం వలన తాను మనస్థాపం చెందినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలోని కొందరు సమన్వయం పాటించకపోవడం దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా తన వ్యక్తిగత పనులను వదులుకొని, కుటుంబ అవసరాలను పక్కనపెట్టి గత కొంతకాలంగా పార్టీకి సేవ చేశానని భావోద్వేగానికి గురయ్యారు. ఇకముందు ఏ రాజకీయ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు.

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS/ ARBITRATION, AT SANGAREDDY
ARB/CF/NO. 107 of 2023

BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRAIVATE LIMITED, SIDDIPET BRANCH, SIDDIPET DIST., Rep by its Branch Manager Mr.A.Swamy S/o A.Mallaiah a/a 41 Years R/o Siddipet. ...Disputant
AND
Mr. G. Srinivas & Others ...Opponents
Opp:No.2. Mr. V.Mallesham S/o. V.Parshaiah, a/a 37 Yrs, W/as. Police Constable,O/o. Traffic Police Station, Siddipet. R/o H.No.1-69, Kurella Vill, Koheda Mndl, Siddipet Dist.
Opp.No.3 Mr. P. Anjaiah S/o. P. Yellaiah a/a 57 Yrs, W/as. Sr. Line Inspector, AE/OP/Ganneruvaram, 0/0.TSNPDCL KarimnagarR Division, Karimnagar Dist. R/o. H.No.4-19/B, Kurella Vill, Koheda Mdl, Siddipet Dist.
Opp.No.4 Mr. G. Ramu, S/o. G. Bala rajesham, a/a 32 Yrs, W/as. S.G.T, M.P.P.S Vengalapur Vill, Pegadapally Mndl, Jagityal dist. R/o. H.No. 3-16, Kurella Vill, Koheda mndl, Siddipet Dist.
Opp.No.5 Mr. J. Ravinder S/o. J. Kanakaiah, a/a 38 Yrs, W/as. Police Constable, O/o. Police Station Bejjenki,Bejjenki Mndl, Siddipet Dist. R/o.H.No.1-40, Kurella Vill, Koheda Mndl, Siddipet Dist. ...Opponents

Take notice that, the disputent filled the suit for Award/Recovery of Rs. 4,04,420- (Rs.Four Lakhs Four Thousand Four Hundred and Twenty Rupees Only) before the Hon'ble Dy. Registrar of chits at Sangareddy and case is posted on 23-08-2023 for your appearance. You should appear or can engege an Advocate on your behalf to represent the matter Orelse, case will be decided on the basic of the meterial available on records as per law.

//BY ORDER//
T. PRAVEEN REDDY
ADVOCATE
Counsel for the Disputent
Cell: 9440380370

BEFORE THE HON'BLE DY. REGISTRAR OF CHITS/ARBITRATION, AT SANGAREDDY
ARB/CF/NO. 109 of 2023

BETWEEN:
M/S MARGADARSI CHIT FUND PRAIVATE LIMITED, SIDDIPET BRANCH, SIDDIPET DIST., Rep by its Branch Manager Mr.A.Swamy S/o A.Mallaiah a/a 41 Years R/o Siddipet. ... Disputant
AND
Mr. N.Venkatesham & Others ...Opponents
Opp:No.3. Mr. P. Rajamogili, S/o. P.Chandraiah, a/a 51 Yrs, W/as.Language pandit, Gr- II, M.P.U.P.S Narayanapur Vill, Koheda Mndl, Siddipet Dist. R/o H.No.7814, N.T.R Colony, Koheda Vill & Mndl, Siddipet Dist.
Opp.No.4 Mr. T. Shyam Kumar, S/o. T. Komuraiah, a/a 42 Yrs, W/as. Line Inspector, O/o.TSSPDCL Husnabad Division, Siddipet Dist. R/o. H.No.3-22, Koheda Vill & Mdl, Siddipet Dist.
Opp.No.5 Mr. G. Narayana Murthy, S/o. G. Venkataswamy, a/a 41 Yrs, W/as. V.R.O Vengalapur Vill, Pegadapally Mndl, Jagityal dist. R/o. H.No. 1-44, Sri Ramula pally Vill, Koheda mndl, Siddipet Dist.
Opp.No.6 Mr. N. Venu, S/o. N. Kistaiah, a/a 41 Yrs, W/as. M.M II, O/o. I.C.I.C.I Bank, Tower Circle- Branch, Karimnagar Dist. R/o.H.No.5-10, Koheda Vill & Mndl, Siddipet Dist. ...Opponents

Take notice that, the disputent filled the suit for Award/Recovery of Rs. 7,02,740-(Rs.Seven Lakhs Two Thousand Seven Hundred and Forty Rupees Only) before the Hon'ble Dy. Registrar of chits at Sangareddy and case is posted on 23.08.2023 for your appearance. You should appear or can engege an Advocate on your behalf to represent the matter Orelse, case will be decided on the basic of the meterial available on records as per law.

//BY ORDER//
T. PRAVEEN REDDY
ADVOCATE
Counsel for the Disputent
Cell: 9440380370

పంటల సాగుపై రైతులకు అవగహన



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గణేశ్ పల్లి గ్రామ శివారులో దనక్రాప్ సైన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో.గణేశ్ పల్లి, తిగుల్ గ్రామాల రైతు పంటలపై అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పంటలలో సూక్ష్మ పోషకాల లోపల గూర్చి వివవరించారు. అనంతరం కంపెనీ ప్రతినిధి చక్రపాణి మాట్లాడుతూ, పత్తి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు, తప్పకుండా వాడాల్సిన పోషకాల గూర్చి తెలిపారు. దానక్రాప్ సైన్స్ కంపెనీ గత 25 సంత్సరాల నుంచి రైతాంగానికి. మేలైన పోషకాలను అందిస్తుందన్నారు. మైక్రోన్యుటెంట్ చిలీటబ్, ప్రోధాన్ మందులను ఉచితంగా రైతులకు అందించారు. గణేశ్ పల్లి వెంకటేశ్వర డీలర్ పరమేశ్వరెడ్డి మాట్లాడుతూ మైక్రోన్యుట్రెంట్ మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో తిగుల్ గ్రామంలోని ముత్యాలు వాడిన పత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు ఎల్లారెడ్డి , నర్సింహరెడ్డి, రైతులు, మల్లేశం, రవీందర్ రెడ్డి, బట్టు అదిరెడ్డి, సత్యనారాయణ, తదితరులున్నారు.

మాజీ సైనికులు, స్వాతంత్ర సమరయోధులకు సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

75 సంవత్సరాల స్వాతంత్ర అమృతోత్సవాల్లో ముగింపు సందర్భంగా మండల మాజీ సైనికులు ఎండి షకిల్ అహ్మద్ ఖలీల్ మహమ్మద్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డిలను బీజేపీ జనగామ నియోజకవర్గ సిద్దిపేట జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బైరాన్ పల్లి గ్రామంలో స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేపీ జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప, పోతుగంటి రాందాస్, ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగ్గాల మనోజ్ కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి

సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి
వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పీ సీ) ఆధ్వర్యంలో యుఎస్ పీసీ దశల వారి పోరాటంలో భాగంగా ఈ నెల 12న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా యూఎస్‌పీసీ నాయకులు, టీఎస్‌యు టీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి మాట్లాడుతూ జూన్ 30తో పీఆర్సీ గడువు ముగిసినా ప్రభుత్వం ఇంతవరకు కమిటీని ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే కమిటీ వేసి, రిపోర్టు వచ్చేవరకు మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎలక్షన్ కోడ్ రాకముందే పూర్తి చేయాలన్నారు. ఎయిడెడ్ రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ కేజీబీవీ, యుఆర్ఎస్, గురుకుల తదితర అన్ని విద్యాసంస్థల ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి వారి సర్వీసులను రెగ్యులర్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదాయపు పన్ను పరిమితిని ఎనిమిది లక్షలకు పెంచాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీ, ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించని యెడల సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.రామిరెడ్డి, డిటియఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిష్టయ్య, నాయకులు కొడిపల్లి ప్రశాంత్ కుమార్,కె.రాజిరెడ్డి,యస్. సత్యనారాయణ,బి. నర్సింహులు, కాటం శ్రీనివాస్, చెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-రాయపోల్

సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత ఒపీఎస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ శివలింగం, శేషాచారి, కనకయ్య, కనకరాజు డిమాండ్ చేశారు. గురువారం రాయపూర్ మండల కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పిఆర్సి కమిటీ వేయాలని, జులై 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీలు చేపట్టాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,పండిట్, పిఈటీ లకు ప్రమోషన్ కల్పించాలన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కొరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 12వ తేదీన ధర్నా, ర్యాలీ, సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ కరుణాకర్, ఉపాధ్యాయులు నర్సింగారావు, వెంకటయ్య, బి శ్రీనివాస్, కే శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ వర్ధన్, సుధాకర్, జయశ్రీ, రమ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య



నవ తెలంగాణ-మిరు దొడ్డి

అక్బరుపేట-భూంపల్లి మండలం లోని భూంపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను. ఎర్త్ ఫౌండేషన్ వారు దత్తత తీసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు భిక్షపతి అధ్యక్షతన ఎర్త్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి టై, బెల్ట్ బ్యాడ్జ్, ఇతర క్రీడా సామాగ్రిని డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎర్త్ పౌండేషన్ వారు గత సంవత్సరం కాసులబాద్ స్కూల్‌ని దత్తత తీసుకున్నప్పుడు అక్కడి పాఠశాల విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను ఫౌండేషన్ సభ్యుల ద్వారా పొందారు అలాగే మంచి ఫలితాలు సాధించారు అన్నారు.ఈ సంవత్సరం మన భూంపల్లి ప్రాథమిక పాఠశాలను ఎర్త్ పౌండేషన్ వారు దత్తత తీసుకోవడం నిజంగా మన భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఒక గొప్ప వరం అని తెలిపారు. ఎర్త్ పౌండేషన్ డైరెక్టర్ వెన్నెల కో ఆర్డినేటర్ రాజు ఆంజనేయులు డ్యాన్స్ మాస్టర్ శ్రవణ్ పిఇటి ప్రశాంత్, చైర్మన్ ప్రభాకర్ ఉప సర్పంచ్ వఢ్ల ప్రభాకర్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువత పాల్గొన్నారు.

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు



నవ తెలంగాణ-కొండపాక

వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని లేబర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణి కౌముదిని అన్నారు. సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు సి ఎస్ ఆర్ ఫండ్ కింద ప్రసాద్ సిడ్స్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ , ఆర్ ఓ ప్లాంట్ , కంప్యూటర్లను గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసినా సమావేశంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశం కోసం శిక్షణ ఎంతాగోనో ఉపయోగపడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ కంపెనీలలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు పంపిణి చేశారు.


గృహలక్ష్మికి దరఖాస్తుల వెల్లువ



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఇల్లు లేని నిరుపేదలకు, ఇల్లు నిర్మించేందుకు గాను రూ.3 లక్షలతో గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గురువారం తుది గడువు అని అధికారులు పేర్కొన్నడంతో మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద దరఖాస్తు చేసుకున్నేందుకు ప్రజలు బారులు తీరారు. గృహలక్ష్మి పథకం కోసం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కుల ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం వందలాదిమంది ప్రజలు తరలి వచ్చారు. అందరూ ఒకేసారి రావడంతో అధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పథకం చివరి తేదీ ఆగస్టు 10 కావడంతో ఒక్కసారిగా ప్రజలంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. ఎలాగైనా ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని అప్లై చేసుకుని పొందాలని అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం దరఖాస్తు చేయడానికి గడువు తేదీ పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొమ్మూరి నియామకం పట్ల హర్షం



నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, పార్టీ సీనియర్ నాయకుడు ఉడుముల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకునే నాయకుడు లేక ఇంత కాలం కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్న సమయంలో ప్రజలలో ఉండే నాయకుడిగా ఉన్న కొమ్మూరిని కాంగ్రెస్ అధిష్టానం జిల్లా అధ్యక్షులుగా నియమిచడం సంతోషంగా ఉందన్నారు. సరైన సమయములో స్థానికుడైన కొమ్మూరికి పదవి రావడంతో పార్టీ బలోపేతం కావడంతో పాటు రాబోయే ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలిపించి జనగామ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, అధిష్టానం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. కొమ్మూరికి అవకాశం కల్పించిన ఏఐసీసీ నాయకులు కేసీ వేణుగోపాల్, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీ ఎస్ రాష్ట్ర ఇంచార్జి మానిక్ రావు ఠాక్రేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఉడుముల బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి మంజ మల్లేశం, రాగుల శ్రీనివాస్ రెడ్డి,ఎండి. ఖాజా, బుట్టి యాదగిరి, తుమ్మ శ్రీనివాస్, సుర్వ శ్రీకాంత్, పచ్చి మడ్ల వెంకటయ్య, జంబుల వెంకట్ రెడ్డి,కాశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాడల్ స్కూల్లో బోధించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ తాలూకా యజ్ఞశ్రీ



నవ తెలంగాణ-దౌల్తాబాద్ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పిజిటీ ఇంగ్లీష్, టీజీటీ సోషల్ (ఆంగ్ల మాధ్యమం) సబ్జెక్టులను గంటల ప్రాతిపదికన బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తాలూకా యజ్ఞశ్రీ తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు సంబంధిత పత్రాలతో 12వ తేదిన శనివారం నేరుగా పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18200ల వరకు వేతనం ఇవనున్నామని తెలిపారు. ఈ నియామకం పూర్తిగా తాత్కాలికం పీరియడ్ ప్రకారం గౌరవ వేతనాలను చెల్లించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

ధర్మ సమాజ్ పార్టీ సభను జయప్రదం చేద్దాం


డి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్



నవ తెలంగాణ-సిద్దిపేట

సబ్బండ కులాల తరఫున రాజకీయ సమరానికి సిద్ధపడుతున్న ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఆవిర్భావ సభను జయప్రదం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ కోరారు. గురువారం సిద్దిపేటలోని ధర్మ సమాజ్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12న సాయంత్రం నాలుగు గంటలకు సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్ లో ధర్మ సమాజ పార్టీ సిద్దిపేట జిల్లా ఆవిర్భావ సభ ఉంటుందన్నారు. తెలంగాణలో 10శాతం లేని వెలమ, రెడ్ల రాజ్యాన్ని దింపి, 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాన్ని నెలకొల్పేందుకే ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. డీఎస్పీ ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఆ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్‌కి భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలకనున్నట్లుగా తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రవిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు సదన్ మహారాజ్, జిల్లా నాయకులు డి బి రాజు, పరమేశ్వరి మహారాణి, చందు, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న హుండీ ఆదాయం రూ.90 లక్షలు



నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ఆలయ ఈ ఓ బాలాజీ ఆధ్వర్యంలో గురువారం హుండీలు లెక్కించారు. 76 రోజులకు నగదు 90 లక్షల 21 వేల 539 రూపాయలు, మిశ్రమ బంగారం 99 గ్రాములు, మిశ్రమ వెండి 10 కిలోల 200 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు 26, బియ్యం 14 క్వింటాల్లు వచ్చాయని ఈవో బాలాజీ తెలిపారు. ఈ హుండీలను శివశక్తి సేవా సమితి సభ్యులు లెక్కించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణ మాత్రాల పంపిణీ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల లో జాతీయ ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచితంగా మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ తాలూకా యజ్ఞశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ఫైలేరియా నిర్మూలన మాత్రల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. వైద్య సిబ్బంది కృష్ణమూర్తి, ఫార్మసిస్టు ప్రభాకర్ , సూపర్వైజర్ కాలువ లక్ష్మి, గీతా భవాని, సంతోష్ కుమార్, రాజు, ప్రభాకర్ , కరుణ అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రతిభ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జాతీయ ఫైలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యప్రకాష్ ఆధ్వర్యంలో ఎంపీపీ బాలేశంగౌడ్ చేతుల ఫైలేరియా మాత్రలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇమ్మ్యూ నైజషన్ అధికారి డాక్టరు విజయరాణి, గజ్వేల్ డివిజన్ వైద్యాధికారి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్ ,తిగుల్ ఇంచార్జి వైద్యాధికారి బల్ వీర్ సింగ్ ,జగదేవపూర్ పిహెచ్ సి సిహెచ్‌ఓ శ్రీమతి , ఆరోగ్య కార్యకర్తలు జితెందర్ రెడ్డి , రజని కుమారి ,పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట

ఫైలేరియా వ్యాప్తిని నివారించడానికి ప్రతి ఒక్కరూ డిఈసి మాత్రలు వేసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని టియెస్డబ్ల్యుఆర్యెస్ రాంపూర్ బాలికల పాఠశాలలో 546 మంది విద్యార్థినిలకు ఫైలెరియా నివారణ మాత్రలు (ఆల్బెండజోల్,డిఈసి మాత్రలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ల పైబడిన వారందరు ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. కొత్తగా ఫైలేరియా కేసులు రాకుండా ఈ మాత్రలు నిలువరిస్తాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాధాకిషన్, ప్రిన్సిపల్ వరూధిని,హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎంలు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

హరీశ్ రావు కృషితో వైద్యరంగంలో అనేక సేవలు

జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ



నవ తెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో మంత్రి హరీశ్ రావు ఆశీస్సులతో వైద్యరంగంలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్‌తో కలసి ఆమె మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ప్రాంతంలో ఫైలేరియా సంక్రమణ అధికంగా ఉండడం వల్ల డిఈసి, ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్ మాట్లాడుతూ ఆగస్టు 25వ వరకు, మొదటి మూడు రోజులు బూత్ ఆక్టివిటీ ,తర్వాత పది రోజులు ఇంటింటి కార్యక్రమం, తరువాత మూడు రోజులు మొప్ అప్ డేగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఫైలేరియాను నిర్మూలించాలన్నారు. పాల సాయిరాం మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థినీలు ఆరోగ్య శాఖకు సంబంధించిన వారే కాబట్టి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ, అందరూ మాత్రలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్, వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వంపై పోలీసుల భౌతిక దాడిని ఖండిస్తున్నాం

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ అద్వర్యంలో అంబెద్కర్ ముందు నిరసన



నవ తెలంగాణ-సిద్దిపేట

సచివాలయం దగ్గర ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష, కార్యదర్శులపై డిసిపి ఉద్దేశ్య పూరితంగా భౌతిక దాడి చేయడం దుర్మార్గపు చర్య అని, దాడిని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరిప్రశాంత్ లు తెలిపారు. దాడులు చేయడాన్ని ఖండిస్తు అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, హైస్కూల్స్, కెజిబివిలు, మోడల్ స్కూల్స్, లలోకి విద్యార్థి సంఘాలు, మీడియాకు అనుమతి లేదని విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన అనధికారికంగా ఇచ్చిన ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని ఆందోళన చేస్తు, హక్కుల కోసం పోరాడుతున్న వారిని అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. . అక్రమంగా అరెస్ట్ చేసిన ఎఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మానవ హక్కులు హరించేలా వ్యవరించిన డిసిపి వెంకటేశ్వర్లుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రములో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉందని గొప్పలు చెప్పున్న ప్రభుత్వం, వామపక్ష నాయకులపై రోజు రోజుకు పోలీసుల దౌర్జన్యం పెరిగిపోతుందని, ఈ అత్యుత్సాహం పెండింగ్‌లో ఉన్న కేసులపై పెడితే బాగుంటుందన్నారు. దౌర్జన్యాలు , దోపిడీలు చేస్తున్న వారిని పెట్టుకోకుండా, ప్రజాసామ్యయుతంగా నిరాసన తెలియజేస్తున్న వారిపై ఇలాంటి దాడులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ , పట్టణ నాయకులు అభి, అజయ్, రాకేష్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య



నవ తెలంగాణ మిరు దొడ్డి : సిద్దిపేటకు చెందిన గంశెట్టి రాజేష్ కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది లింగుపల్లి శివారులోని కూడవెల్లి వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, పోలీసులల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన రాజేష్ ఇంట్లో నుండి గత మూడు రోజుల క్రితం వెళ్లిపోవడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు ఆత్మహత్య చేసుకుంటున్నానని ఉదయం రాజేష్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో, కుటుంబ సభ్యులు వాగు వద్దకు వచ్చేసరికి వాగులోకి దూకడం జరిగిందన్నారు. వెంటనే మిరుదొడ్డి పోలీసులకు కుటుంబ సభ్యులు సమాచారం అందజేశారు. వాగులోకి దిగి రాజేష్ కోసం గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో, సిద్దిపేట నుండి గజ ఈతగాలను తీసుకువచ్చి సుమారు మూడు గంటల పాటు శ్రమించి రాజేష్ మృతదేహాన్ని వెలికి తీశారు. రాజేష్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని సీఐ మున్నూరు కృష్ణ తెలిపారు.

గజ్వేల్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ పోరు

- ప్రజ్ఞపూర్‌లో ఇరు వర్గాల బాహాబాహి
- గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో ఘర్షణల పర్వం మొదలైంది. గురువారం ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఇరు వర్గాలు ఘర్షణ దిగాయి. గజ్వేల్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి సెక్రటరీ ఇంచార్జ్ విష్ణునాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు ప్రజ్ఞాపూర్ బయలుదేరి వస్తున్నారు. ఈ విషయం తెలిసి పార్టీ కార్యకర్తలు భారీగా వచ్చారు. ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద కాంగ్రెస్ పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, పీసీసీ డెలిగేట్ మెంబర్ జశ్వంత్ రెడ్డి వర్గీయులు, జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి వర్గీయులు చేరుకున్నారు. అక్కడ ఇరు వర్గాల మధ్య సమన్వయం లోపించి, ఘర్షణకు దారి తీసింది.. శ్రీకాంత్ రావు, జశ్వంత్ రెడ్డి వర్గంపై నర్సారెడ్డి వర్గం దాడికి దిగింది.ఈ దాడిలో శ్రీకాంత్ రావు, జశ్వంత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండకు గాయాలయ్యాయి. మంత్రం ప్రశాంత్ రాచకొండ కారు అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుకున్నదే నిజమైనది
కాంగ్రెస్ డెలిగేట్ మెంబర్ జశ్వంత్ రెడ్డి

మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అనుచరులు మా కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించడం చాలాసార్లు జరిగిందన్నారు. పార్టీ అధిష్టానం మేరకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే వాడిలా ఉండాలి కానీ, రౌడీయిజం చూపించేందుకు కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదన్నారు. పార్టీ అధిష్టానం గమనిస్తూనే ఉందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఉందని పలువురు అంటున్న చూసి చూడనట్టుగా పార్టీ కోసం పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌లో వర్గాలు ఉన్నాయని పలువురు సంభోదించినా పట్టింపులకు పోలేదన్నారు. ఏదో ఒక రోజు తమపై దాడి చేస్తారని కార్యకర్తలు అంటున్న మాటే నిజమైందన్నారు.ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్ద తమపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పార్టీ సలహాల మేరకు వారిపై చర్యలు తీసుకునేలా నివేదిస్తామన్నారు.

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య



నవ తెలంగాణ-దౌల్తాబాద్

కడుపునొప్పి భరించలేక పురుగుల మందు సేవించి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ధ్యానమైన కల్పన (28) ఆగస్టు 9 తేదిన గుర్తు తెలియని పురుగుల మందు సేవించానని తన భర్త స్వామికి ఫోన్‌లో సమాచారం ఇవ్వడంతో భర్త వెంటనే హుటాహుటిన ఇంటికి చేరుకొని దౌల్తాబాద్ 108 వాహనం ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలు తండ్రి లచ్చయ్య ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జనగామ డీసీసీ అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

జనగామ డిసిసి అధ్యక్ష పదవి ఎట్టకేలకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని వరించింది గత కొంతకాలంగా డిసిసి అధ్యక్షులు పెండింగ్లో ఉంచిన అధిష్టానం అధికారికంగా ప్రకటించడంతో గురువారంకొమురవెల్లి మండల కేంద్రం, మర్రి ముచ్చాల లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొయ్యడ రాజమణి శ్రీనివాస్, లింగంపల్లి కవిత కనకరాజు, వలాద్రి అంజిరెడ్డి, జంగనిరవి, ఏసిరెడ్డి మల్లారెడ్డి,బ్రాహ్మణపల్లి చంద్రం, పోతుగంటి రవి, సార్ల లింగం, దాసరి కిషన్, నాగరాజు, మల్లం శేఖర్, చింతల లింగం ,ఐలేని, గీస యాదగిరి ,సిహెచ్ మల్లారెడ్డి, మోహన్ రెడ్డి పలు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం సామాజిక బాధ్యత



నవ తెలంగాణ-రాయపోల్

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పట్టే ముర్రుపాలు శిశువుకు ఎంతో పౌష్టిక ఆహారం బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం సామాజిక బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామ్ సాగర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలు మాత్రమే అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తప్ప ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.2 సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలు కొనసాగించాలన్నారు. బిడ్డకు టీకాలు సరైన సమయంలో ఇప్పించాలన్నారు. ప్రతినెల బరువులు తుయించాలన్నారు. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి నేటి సమాజంలో పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడంలో మొహమాట పడుతున్నారని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. గర్భిణీ మహిళలు అందరూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమతులాహారం తీసుకుంటూ పుట్టబోయే బిడ్డలకు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రామలక్ష్మి, రమణ, బాలింత గర్భిణీ మహిళలు, ఆయాలుపాల్గొన్నారు.

ఇంద్రమ్మ తోబుట్టు రూ.5 వేల ఫిక్స్ డిపాజిట్ బాండ్ల అందజేత



నవతెలంగాణ- దుబ్బాక

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ తన సొంత ఖర్చులతో దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా తొలిచూరు (మొదటి సంతానంలో జన్మించిన) ఆడబిడ్డలకు 'ఇంద్రమ్మ తోబుట్టు ద్వారా రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ల'ను అందజేస్తున్నారు. అ దుబ్బాక పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో బక్కి వాణి-నర్సింలు, ఈ.ఉమాదేవి- ఆంజనేయులు, 14 వార్డులో దొమ్మాట అంజలి-స్వామి దంపతులకు తొలి సంతానంగా జన్మించిన ఆడబిడ్డలకు 'బేబీ కిట్, బేబీ డ్రెస్‌తో పాటు రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ల'ను కత్తి కార్తీకగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఆడపిల్లల్ని భారంగా కాకుండా బహుమతిగా భావించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు కొత్త దేవి రెడ్డి, సాయితేజ గౌడ్, ఎల్లం, మల్లేశం, పలువురున్నారు.

పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-తొగుట : నిరుపేదలకు అండగా ఉండేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహాలక్ష్మి పథకం ప్రారంభించిందని ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలక్ష్మి పథకం ప్రారంభించిందన్నారు. స్వంత స్థలం ఉండి ఇల్లు నిర్మాణం చేసుకునే వారికి ఈ అవకాశం లభిస్తుందన్నారు. గృహా లక్ష్మి నిరంతరంగ కొనసాగుతుందని ఎవరు అధైర్య పడవద్దని ధీమా వ్యక్తం చేశారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు అర్హులుగా లబ్ది పొందుతారని ఆశిస్తున్నామని చెప్పారు. దరఖాస్తు చేసుకోని వారు ఆందోళన పడ వద్దని, విడతల వారిగా కొనసాగుతుందన్నారు.

12న పుస్తకావిష్కరణలు

నవతెలంగాణ-సిద్దిపేట : స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సిద్దిపేట జిల్లా రచయితల సంఘం (సిరసం), శ్రీ వాణి సాహిత్య పరిషత్ సాహిత్య సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదిన ఉదయం 10.30 గంటలకు అమ్మన చంద్రారెడ్డి రచించిన శ్రీ పంచముఖ వీరాంజనేయ శతకము, పెందోట వెంకటేశ్వర్లు రచించిన గెలుపుల ప్రసాదం(గేయ సంపుటి) పుస్తకాల ఆవిష్కరణలు జరుగుతాయని, ఆ తదుపరి కవి సమ్మేళనం నిర్వహింప బడుతుందని కవి చంద్రారెడ్డి తెలిపారు. డా.సామ సువర్ణాదేవి సమావేశ అధ్యక్షులుగా , డా.దాశరథుల బాలయ్య ముఖ్య అతిథిగా వ్యవహరిస్తారని తెలిపారు. కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-వర్గల్

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అనంతగిరిపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన బింగి సత్యనారాయణ (45)కు గతంలో 15 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. అప్పటి నుంచి ఇంటివద్దనే ఉండేవాడు. సోమవారం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పురుగుల మందు తాగి అస్వస్థతకు గురికాగా అటువైపుగా వెళ్తున్న వారు చూసి వారి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబసభ్యులు అతన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్య సేవల కోసం ఆర్వీయం హాస్పిటల్లో చికిత్స జరుగుతుండగా పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించాడు. మృతుడి కుమారుడు ప్రసాద్ (23) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని గౌరారం ఎస్ఐ విజయభాస్కర్ తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

ఇంటి పరిసరాలతో పాటు వీధులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త ,పొడి చెత్త లేకుండా చూసుకోవాలని సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ సూచించారు. మండలంలోని చందాయి పేట గ్రామంలో గురువారం డ్రైనేజీలపై గ్రామ సిబ్బందితో కలిసి బ్లీచింగ్ పౌడర్లను వేశారు. చెత్త నిల్వ ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్లో వాటర్ నిలువగా ఉంటే అక్కడ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం లక్ష్యం



నవతెలంగాణ-నర్సాపూర్

గొల్ల కురుమలు మరింత ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలోని గొల్ల కురుమలకు, రెండవ విడత మంజూరైన 20 యూనిట్ల గొర్రెలను గొల్ల కురుమలకు అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గొల్ల కురుమలకు రెండో విడతగా గొర్రెలను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, మంజూరు చేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, సర్పంచ్ పెద్దపులి రవి, చిన్న గొట్టిముకుల సర్పంచ్ బాలమణి నరేందర్, గొల్ల కురుమలు బిక్షపతి, మల్లేశం, తదితరులు ఉన్నారు.

పల్లె దవఖానా పనుల పరిశీలన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్ బాలాజీ వెంచర్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవఖాన పనులను గురువారం వైద్య శాఖ అధికారి విల్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానా వల్ల గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామంలో ఇరువురు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన భూమమ్మ మరణించగా మృతురాలి కుటుంబ సభ్యులతో పాటు అనారోగ్యంతో బాధ పడుతున్న నరసమ్మ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాబురావు, నాయకులు కృష్ణారావు ,శ్రీనివాస్ గౌడ్,, పాంబండ ఎంపీటీసీ సత్తిరెడ్డి, తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబాలకు బీఆర్ఎస్ భరోసా



నవతెలంగాణ-తొగుట

నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో కొద్దిరోజుల క్రితం మరణించిన బైర గౌడ్ కుటుంబ సభ్యులను,అనారోగ్యంతో బాధ పడుతున్న సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తు న్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం దేశంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజా కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దించాలి



ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి

నవ తెలంగాణ -గజ్వేల్

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశంలో అధికారంలో ఉన్న కార్మిక ప్రజావ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మిక సంఘ నాయకులు సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, బి ఆర్ టి యు జిల్లా నాయకులు చిప్పల యాదగిరి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కృష్ణ, మాల మహానాడు జాతీయ నాయకులుకు తుమ్మ శీను అన్నారు. క్విట్ ఇండియా డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఏఐటిసి బిఆర్టియు సంఘాల ఆధ్వర్యంలో మహాపాడవు ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు వినియోగించే వస్తువులపై పన్నులు విధిస్తూ భారం మోపుతుందని కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రకటిస్తూ గత పది సంవత్సరాల కాలంలో రూ.14.50 లక్షల కోట్ల రూపాయలు రైట్ ఆఫ్ చేసిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానీలకు తక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల సొమ్మును కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు అన్నింటిని రద్దు చేసిందని కార్పొరేట్ యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా నూతనంగా కోడ్లు రూపొందించడం జరిగిందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా మార్కెట్లను పటిష్టం చేయకుండా రైతులందరికీ కూలీలుగా మార్చే విధంగా వ్యవసాయ చట్టాలు రూపొందించేదని దాని వ్యతిరేకంగా పోరాడి చట్టాలను రద్దు చేసుకోవడం జరిగిందని అన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు అందించే ఉచిత విద్యుందని ప్రజలకు సరఫరా చేసే సబ్సిడీ విద్యుత్ని రద్దు చేసే విధంగా రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తుందని అన్నారు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న కాల పరిమితి ముగిసిన షెడ్యూల్ పరిశ్రమల జీవోలను వెంటనే సవరించాలని కనీస వేతనాలు రూ.26 వేలకు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అసంఘటిత నగర్ కార్మికులకు సమగ్ర భీమా సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట చారి స్వామి కనుకయ్య, బాబురావు, ఎల్లం ,దశరథ్, నగేష్, రమేష్ నర్సింలు ,యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నుంచే కేసీఆర్ పతనం ప్రారంభం

తెలంగాణా నీ అబ్బ జాగీరా కేసీఆర్

పన్ను రూపంలో కడుతున్న ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నావ్

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

నవతెలంగాణ-మెదక్

తొమ్మిదేళ్లుగా పన్ను రూపంలో చెల్లిస్తున్న ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నావ్ కేసీఆర్ తెలంగాణా నీ అబ్బ జాగిరి అనుకున్నావా అంటూ మెదక్ వేదికగా హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూంలు అందజేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావులు రాందస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. తొమ్మిది ఏండ్లు తెలంగాణను దోచుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పతనం మెదక్ జిల్లా నుండే ప్రారంభమవుతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో 2లక్షల 91వేల డబుల్ బెడ్ రూంల నిర్మాణం కోసం బడ్జెట్ లో రూ.20లక్షల కోట్లు కేటాయిస్తే అందులో కేవలం 35వేల డబుల్ బెడ్ రూంల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యేలు ఎకరాలలో ఇండ్లు నిర్మాణం చేసుకొని ఉంటున్నారు. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ దుర్భరమైన జీవనం సాగిస్తున్న ఓట్లు వేసి గెలిపించిన నిరుపేదల పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తప్ప మరెక్కడా నాణ్యతో డబుల్ బెడ్ రూంల నిర్మాణం చేపట్టలేదన్నారు. గృహలక్ష్మీ పేరుతో ఖాళీ స్థలం ఉన్నవారికి 3లక్షలు ఇస్తా అంటున్నారని, మూడు లక్షల్లో ఇంటి నిర్మాణం పూర్తి అవుతాదా అని ప్రశ్నించారు. పేదల జీవితాల్లో వెలుగు నింపాలని ఆశిస్తే రూ. 5 లక్షల గృహలక్ష్మీ కింద నిజమైన పేదల లెక్కలు తీసి పార్టీలకు అతీతంగా ఇవ్వాలన్నారు. ఇప్పుడు ఖజానా ఖాళీ ఉండటంతో ఎన్నికలు సమీపంలో ఉండటం వల్ల మూడు నెలల ముందే మద్యం టెండర్లు ఆహ్వానించినట్లు విమర్శించారు. హైదరాబాద్ కోకపేట లో ఎకరం 100 కోట్లు పలుకుతుందని, భూమిని అమ్మి రాష్ట్రాన్ని నడిపిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందని ఎద్దేవ చేశారు.



కేసీఆర్ కు దళితుల మీద ప్రేమ లేదని, దళితుల ఓట్ల మీద ప్రేమ ఉందన్నారు. మెదక్ జిల్లాలో దళిత బందు ఇచ్చే దమ్ము కేసీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. నాలుగు నెలలు ఉండే ప్రభుత్వం 40 ఏళ్ల హామీ ఎలా ఇస్తారని దళిత బిడ్డలు ఆలోచించాలన్నారు. అంతకు ముందు మెదక్ జిల్లా నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఈటెల, రఘునందన్ రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, రాష్ట్ర నాయకులు రాజశేఖర్, నంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తో పాటు తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-కోహెడ

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా రైతులు జాగ్రత్త వహించాలని కూరెళ్ల గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. గురువారం మండలంలోని కూరెళ్ళ గ్రామంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మానవ సమాజానికి పశుసంపద ఎన్నో విధాలుగా సహాయపడుతాయన్నారు. వర్షాకాలంలో పరిసరాలు, వాతావరణం కలుషితమౌతాయని తద్వారా పశువులకు వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. వైరస్ ప్రభావంతో గాలికుంటు వ్యాధి సంక్రమిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తుగా గాలికుంటు వ్యాధికి టీకాలు అందించిందని పాడి రైతులు గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు తప్పకుండా ఈ టీకాలు పశువులకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీంధర్, బండారి నరేశ్, గోపాలమిత్ర సుధీర్‌కుమార్, మొండయ్య రైతులు మల్లేశ్, ఎల్లయ్య, పాల్గొన్నారు.

సినర్జీ కంపెనీ మందులు వాడడం వల్ల పంటలు అధిక దిగుబడినిస్తాయి



కంపెనీ రీజినల్ మేనేజర్ లింగస్వామి

నవతెలంగాణ-చేర్యాల

సీనర్జీ కంపెనీ మందులు వాడడం వల్ల పంటలు అధిక దిగుబడినిస్తాయని కంపెనీ రీజినల్ మేనేజర్ లింగస్వామి అన్నారు. చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలో గురువారం రైతులకు సినర్జీ కంపెనీ తయారు చేసిన మందులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ రైతులు సినర్జీ కంపెనీ ఉత్పత్తి చేసిన ధ్రువ సిన్జయం మందులు పత్తి పంటకు వాడటం వల్ల పంటపై ఆశించే పచ్చ దోమ, పెనుబంక, ఆకు ముడుతను సమర్థవంతంగా నివారించి మొక్క ఎదుగుదలకు ఉపయోగపడుతుందని, 20 లీటర్ల నీటికి 50 ఎంఎల్ చొప్పున మందును పిచికారి చేయాలని తెలిపారు. అదేవిధంగా వరి పంటను నాటిన 15 రోజుల తర్వాత క్రిల్ల్ జీ గులికలను వేయడం ద్వారా వరి లో వచ్చే కాండం తొలుచు (మోగి పురుగును) ఆకు చుట్టు పురుగును సమూలంగా నివారించి పిలకలు ఎక్కువ రావడానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపనీ సేల్స్ ట్రైనిలు రాజు, సతీశ్, కంపనీ డీలర్లు,మల్లేశం, పరశురాములు, రైతులు వెంకటేశం, కనకా రెడ్డి, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సాంబార్ రైస్ పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

చీకోటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు చీకోటి కృష్ణమూర్తి సహకారంతో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద సాంబార్ రైస్ పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, పీఆర్వో అయిత శంకర్, బుక్క శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎంపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు తండ్రి బంక రాజయ్య ఇటీవల మృతి చెందగా గురువారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తోటపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తి, బోలిశెట్టి శివయ్య, వెన్న రాజు,కృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు కొండంత భరోసా



నవ తెలంగాణ -దుబ్బాక

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు కొండంత భరోసా కలుగుతుందని కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డుకు చెందిన దుర్వాస కవితకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.16 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు.